***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్ధం/ప్రసారార్ధం :

విజయవాడ,
**తేది : 20 జూలై, 2022.**

ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలుపై ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం గత 8 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా కేంద్రంలోనున్న బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హెూదా నిరాకరిస్తూ నిన్న పార్లమెంటులో కేంద్ర మంత్రి మళ్ళీ ప్రకటన చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హెూం సహాయ మంత్రి నిత్యానందరాయ్ లిఖిత పూర్వక సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదానివ్వడం కుదరదని మరోసారి చెప్పడం గర్హనీయం. 2014లో ఇచ్చిన హామీలు చాలా వరకు అమలు చేశామని, మిగతా కొన్ని అంశాలు అమలులో ఉన్నాయని చెప్పడం రాష్ట్ర ప్రజలను మోసగించడమే. కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డగోలు సమాధానాలు చెబుతున్నా రాష్ట్రంలో అధికారంలోనున్న వైసిపి, ప్రతిపక్షంలోనున్న టిడిపి, జనసేన పార్టీలు పల్లెత్తు మాట మాట్లాడడం లేదు. పైగా బిజెపి విధానాలకు నిస్సిగ్గుగా మద్దతు ప్రకటించారు. రాష్ట్రం పట్ల బిజెపి వివక్ష, మోసపూరిత వైఖరిని, కేంద్రం పట్ల రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు అనుసరిస్తున్న వైఖరిని ప్రజలు నిరసించాలని కోరుతున్నాము.

| | | |
|---|---|---|
| (వి.శ్రీనివాసరావు)<br>సిపిఐ(యం) | (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (యన్.మూర్తి)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ | |
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |